

పేదలకు సన్నబియ్యం పంపిణీ

## వరం లాంటిది

4 లో

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 5, ఏప్రిల్ 2025

పేజీలు: 04

# వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం..



## పరిహారం ఇస్తాం.. అధైర్యపడొద్దు

### రైతులకు మంత్రి సీతక్క హామీ



ములుగు, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 4:

**అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు** అండగా ఉంటామని నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తాం. వర్షాల వల్ల తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం గోవిందరావుపేట మండలంలోని అమృ తండా, లక్ష్మీపూర్, కర్లపల్లి చంద్రుతండా గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో అకాల వడగండ్ల వర్షం వలన నష్టపోయిన పంట పొలాలను, దనసరి అనసూయ సీతక్క పరిశీలించి అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వర్షానికి కోతకు వచ్చిన వరి ధాన్యం రాలిపోయి నీటి పాలు అయింది. అని వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని అధికారులను సీతక్క కోరారు. అలాగే వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు గారికి ఫోన్ చేసి జరిగిన పంట నష్టాన్ని వివరించి నష్టపరిహారం ఇవ్వాలని కోరగా తక్షణమే నాగేశ్వర్ రావు కూడా నష్ట పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే రైతులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తామని, తడిసిన ప్రతి ధాన్యపు మిగతా 2లో..

# రిటైర్డ్ ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



- అచ్చంపేట ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా

అచ్చంపేట, (ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-ఏప్రిల్ 4:

నాగర్ కర్నూల్ జిల్లాఅచ్చంపేట ఆర్టీసీ డిపో ముందు రిటైర్డ్ ఆర్టీసీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నానిర్వహించారు. అనునిత్యం సంస్థ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ వయసురీత్యా పదవీ విరమణ పొందిన ఆర్టీసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అచ్చంపేట డిపోకార్యాలయం ముందు టిఎస్ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డిపో మేనేజర్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రిటైర్డ్ కార్మికులు మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థలు పని చేసినంత కాలము చాలిచాలని జీతంతో సమస్త అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసినామని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ సంస్థ ద్వారా రిటైర్మెంట్ ఆర్టీసీ కార్మికులకు రావాల్సిన టెర్మినల్ లీవ్, ఎన్క్యాస్మెంట్ను రిటైర్మెంట్ అయినా నెలలోపు చెల్లించాలి కానీఇప్పటివరకు చెల్లించలేదు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.రిటైర్మెంట్ అయిన నెలలోకే గ్రాడ్యుయేట్ చెల్లించాలి కానీ ఇప్పటివరకు చెల్లించలేదు చెల్లించాలని అట్లాగే 2017 పేస్కేల్ అమలు చేసి ఏరియాస్ ను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని మిగతా 2లో..





# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

(మొదటిపేజీ తరువాయి..)

గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, టీపీసీసీ సభ్యులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాది రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ తదితర మండల నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.





# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్.గౌతంరావు

- ఈ నెల 23న పోలింగ్..
- 25న ఫలితాలు

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 4:**

హైదరాబాద్ స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరును పార్టీ అధిష్టానం శుక్రవారం ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్.గౌతం రావు పేరును ఖరారు చేసింది బీజేపీ హైకమాండ్. ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీ ఎం.ఎస్ ప్రభాకర్ పదవీకాలం మే 1తో ముగియనుంది. దీంతో కొత్త ఎమ్మెల్సీ ఎన్నికకు ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికకు మార్చి 24న కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. శుక్రవారం నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ. దీంతో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతం రావు పేరును ఖరారు చేసింది హైకమాండ్. మరికాసేపట్లో గౌతం రావు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఏప్రిల్ 7న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరుగనుండగా.. ఏప్రిల్ 9 నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఇక ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఏప్రిల్ 25న ఫలితాలను ప్రకటించనున్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజవర్గం ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల కావడంతో కోడ్ అమలులోకి వచ్చింది.

# సీతమ్మకు సిరిసిల్ల బంగారు చీర

**సిరిసిల్ల, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 4:**

శ్రీరామ నవమి సందర్భంగా సిరిసిల్లకు చెందిన నేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ ప్రత్యేకంగా పట్టు వస్త్రాలను సిద్ధం చేశారు. వీటిని భద్రాద్రి రామయ్యకు సమర్పించరున్నారు. శ్రీరామనవమి కోసం ఏటా ఇలా చీరను నేస్తున్నట్లు వెల్లడించారు. పది రోజుల పాటు శ్రమించి నేసిన ఈ పట్టు చీర కొంగుపై భద్రాద్రి ఆలయ మూల విరాట్‌ను నేశారు. శంఖు, చక్ర నామాలు, హనుమంతుడు, గరుత్మంతుడును చీర బోర్డర్‌పై చూడొచ్చు. 'శ్రీరామ రామ రామేతి'.. శ్లోకం చీరపై 51 సార్లు కనిపిస్తుంది. వన్ గ్రామ్ గోల్డ్ జరీ పట్టు-తో రూపొందించిన ఈ ఏడు గజాల చీర బరువు దాదాపు 800 గ్రాములు. ఏటా సీతారాముల కల్యాణానికి పట్టు-వస్త్రాలు నేసే అవకాశం సిరిసిల్ల నేతన్నలకు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుకుంటున్నాని హరిప్రసాద్ ఈ సందర్భంగా తెలిపారు.

# రిటైర్డ్ ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



(మొదటిపేజీ తరువాయి..)

వారు డిమాండ్ చేశారు. రిటైర్ అయిన కార్మికులకు మెడికల్ ఫెసిలిటీ స్కీమ్ (ఆర్ ఇ ఎం ఎస్)సౌకర్యం 10 లక్షలకు పెంచాలి ఉమ్మడిగా 20 లక్షలు వర్తింప చేయాలి అని కోరారు. 2017 అరియర్స్ తో డి.ఏ,అరియర్స్ ముడి పెడుతూ తీసుకొచ్చిన సర్కులర్ నెంబర్ 11/24 ఉపసహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వము కనీసం పెన్షన్ 9000 వర్తింపచేయాలని వారుడిమాండ్ చేశారు. ఈపీఎస్ కు కరువు భత్యం లింకు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు సమాచారం వచ్చిన తెలియక అవకాశం కోల్పోయిన ఆర్టీసీ కార్మికులకు మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. చట్ట విరుద్ధంగా అమలు చేస్తున్న హైయర్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అయ్యర్ పెన్షన్ చెల్లింపులో జాప్యం విడనాడి రివేంజ్డ్ పి పి ఓ లు వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వము పై డిమాండ్లు పరిష్కారం చేయకపోతే రాబోయే కాలంలో ఆర్టీసీ రిటైర్మెంట్ అయిన కార్మిక ఉద్యోగుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్మెంట్ అయినా ఆర్టీసీ కార్మికులు ఎం ఆర్ రెడ్డి, పి వీ చారి, ఎండి హబీబ్,ఆర్ శంకర్, జంగమ్మ, విజయలక్ష్మి, శ్రీశైలం బి శేఖర్, కుదూస్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుదారులకు శుభవార్త

- ఇకెవైసి గడువు ఏప్రిల్ 30 వరకు పొడిగింపు

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 4:**

రేషన్ కార్డుదారులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డుదారుల కోసం ఇకెవైసి ఈ పక్రియ గడువును మళ్లీ పొడిగించింది. ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ వరకు దీనిని పొడిగించినట్లు- ప్రకటించింది. అసలు అయితే మార్చి 31వ తేదీ వరకు ఈ గడువు విధించిన సంగతి తెలిసిందే. జాతీయ ఆహార భద్రతా చట్టం (కఎ÷ూఅ) కింద లబ్ధిదారులకు సబ్సిడీ పంపిణీలో పారదర్శకతను నిర్ధారించడం..అలాగే అర్హత లేని వ్యక్తుల దుర్వినియోగాన్ని నివారించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పొడిగింపు వల్ల ఇప్పటి వరకు ।-ఔ€ఈ పూర్తి చేయని రేషన్ కార్డుదారులు ఏప్రిల్ 30 వరకు ఈ పక్రియను పూర్తి చేసుకోవచ్చునని సూచించింది. అధికారులు సైతం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించింది. ఎందుకంటే మరోసారి గడువు పొడిగించే అవకాశం ఉండక పోవచ్చని వివరిస్తున్నారు. ।-ఔ€ఈ పూర్తి చేయని వారి రేషన్ కార్డులు రద్దు కావచ్చునని స్పష్టం చేస్తుంది. దీని వల్ల ఉచిత రేషన్ సౌకర్యం కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొంది. ఈ విషయంలో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం గత కొన్ని నెలలుగా ప్రచారం నిర్వహిస్తోంది. ।ఈ పక్రియను సులభంగా పూర్తి చేయడానికి రేషన్ షాపులు, ఆధార్ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లను సంప్రదించవచ్చునని కేంద్రం స్పష్టమైన వివరణ ఇచ్చింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అందుకు గడువు సైతం విధించింది. ఈ గడువు పూర్తయిన వెంటనే.. ప్రభుత్వ సిబ్బంది విచారణ చేపట్టి.. అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజురు చేయనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల పాటు- ఒక్క రేషన్ కార్డు సైతం మంజూరు చేయలేదంటూ ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డు మంజూరు చేస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన హామీ ఇచ్చిన విషయం విదితమే..

# రైలులో బాలికకు వేధింపులు

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 4:**

నగరంలో యువతులపై వేధింపులు ఆగటం లేదు. నగరంలో కొన్ని ప్రదేశాలను చూడటానికి వచ్చిన ఓ మైనరం బాలికను ఓ యువకుడు అసభ్యకరంగా ప్రవర్తించడంతోపాటు వేధించి.. ఫోన్‌లో చిత్రీకరించాడు. ఈ సంఘటన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు నిందితుడిని పట్టుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ఒక్కసారిగా యువకుడు అసభ్యకరంగా ప్రవర్తించడంతో బాలిక తీవ్ర భయాందోళనకు గురైంది. హైదరాబాద్‌లో ఉన్న ప్రముఖ ప్రదేశాలను చూడటానికి ఒడిస్సా నుంచి ఓ కుటుంబం హైదరాబాద్‌కు బయలుదేరింది. రక్సెల్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలులో బాలిక కుటుంబం హైదరాబాద్‌కు పయనమైంది. ఈ క్రమంలో అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో మైనర్ బాలిక ట్రైన్‌లో వాష్ రూమ్‌కు వెళ్లింది. బాలిక ఒంటరిగా వెళ్లడాన్ని చూసిన ఓ వ్యక్తి ఆమెను ఫాలో అయ్యాడు. బాత్రూమ్‌లోనే బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. అంతటి ఆగకుండా తాను చేస్తున్న ఘోరాన్ని, బాలిక దృశ్యాలను తన మొబైల్‌లో రికార్డు చేశాడు. దుండగుడి వేధింపులతో తీవ్ర భయాందోళనకు గురైన బాలిక అక్కడి నుంచి తప్పించుకుని కుటుంబ సభ్యుల వద్దకు వచ్చి జరిగిన ఘోరాన్ని తెలియజేసింది. దీంతో వెంటనే బాలిక తండ్రి రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు హైదరాబాద్ నగరంలో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. బాధితురాలిని, నిందితుడిని ఓ రహస్య ప్రదేశంలో ఉంచి పోలీసులు విచారిస్తున్నారు. అలాగే బాలికకు వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించారు. వాష్‌రూమ్‌లోకి వెళ్లిన వెంటనే దుండగుడు లైంగిక దాడికి దిగడంతో బాలిక ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైంది. హైదరాబాద్‌లోని ప్రదేశాలను చూసేందుకు వస్తున్న బాలికపై దుండగులు ఇలాంటి దారుణానికి పాల్పడటం సంచలనంగా మారింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై రైల్వే పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# హెచ్ సీ యూ భూముల వేలం ఉపసంహరించుకోవాలి





తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 4

హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూముల అమ్మకాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సెంట్రల్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థి, సామాజికవేత్త ఆర్నావ్ అంజారియా తెలిపారు. హెచ్ సీ యూ భూములను పరిరక్షించాలని కోరుతూ గుజరాత్ రాష్ట్రంలోని కచ్ జిల్లా కలెక్టర్ ఆనంద్ పటేల్ కు సామాజికవేత్త ఆర్నావ్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ తొలి దశ ఉద్యమ సమయంలో పెద్ద మనుషుల ఒప్పందం హైదరాబాదులో సెంట్రల్ యూనివర్సిటీ ని ఏర్పాటు చేశారని, భూమిని సైతం అప్పటి ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. యూనివర్సిటీ భూమిని అన్యాక్రాంతం చేయొద్దని అభ్యర్థించారు. పర్యావరణం, జీవవైవిధ్యాన్ని పరిరక్షించాలని కోరారు. యూనివర్సిటీకి కేటాయించిన భూమిని బదిలీ చేయాలి అంటే విశ్వవిద్యాలయం కార్యనిర్వాహక మండలి అధికారిక సమ్మతితోనే జరుగుతుందని స్పష్టం చేశారు.విశ్వవిద్యాలయం సామాజిక, వైజ్ఞానిక శాస్త్రవేత్తలను దేశానికి అందిస్తుందని, ప్రభుత్వం హెచ్‌సీయూ భూముల దురాక్రమణకు సిద్ధపడి అక్కడి పర్యావరణ, జీవా వరణ వ్యవస్థను బుల్‌డోజర్లతో ధ్వంసం చేస్తున్నట్లు తెలిపారు. ఈ విధ్వంసాన్ని, భూ దురాక్రమణను మానుకుని హెచ్‌సీయూ భూ ములను వదిలేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ను కలిసిన వారిలో డాక్టర్ ఆమీన్ సామ, నందులాల్ చాంగా, కపిల్ దోషి, శైలేంద్ర ప్రతాప్ యాదవ్ లు ఉన్నారు.



# రజతోత్సవ మహాసభ విజయవంతం చేయాలి

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 4:



ఈ నెల 27న హనుమకొండలోని ఎల్కతుర్తి నిర్వహించబోయే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మండల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహాసభవిజయవంతం కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన మాజీ సర్పంచ్ రామచంద్రయ్య శర్మ, సంజయ్, వెంకన్న, హేమాని, రాజేందర్, రఘు, వెంకన్న, బానోత్ సోమన్న జాగృతి సీతారాం,వల్లపు పరమేష్ , మహంకాళి యాకయ్య, బొల్ల సతీష్, పాశం రమేష్, శివరాత్రి ధనుంజయ్, పసునూరి సోమిరెడ్డి, మేకల శీను, కోట అశోక్త , తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ కళ్యాణ పసుపు కొట్నంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి ) ఏప్రిల్ 4

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ లో సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఓల్డ్ ఎమ్ ఐ జి కాలనీ లో రామాలయంలో కళ్యాణం సందర్భంగా పసుపు కోట్నం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి డివిజన్ అధ్యక్షురాలు రజిని, నారాయణ, శ్రీనివాస్, జనార్ధన్, భీమారెడ్డి, సత్యనారాయణ, రామాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# గుడుంబా విక్రేతలకు జరిమానా

## - బైండోవర్ ఉల్లంఘించిన నిందితులకు రూ.1.35 లక్షల జరిమానా

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 4:



గుడుంబా తయారీ కేసులో పట్టుబడి బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన నిందితులకు జైలు శిక్ష తోపాటు జరిమానా విధించినట్లు ఎక్సైజ్ ఏఈఎస్, తొర్రూరు ఇన్చార్జ్ రాజేశుని ప్రవీణ్ తెలిపారు. ఏఈఎస్ తెలిపిన వివరాల మేరకు...తొర్రూరు డివిజన్ పరిధిలోని నెల్లికుదురు మండలం రాజుల కొత్తపల్లి కి చెందిన పెరుమాండ్ల సత్తమ్మ, తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన గుంటుక యాకయ్య, పెద్ద వంగర మండలం ఎల్బి తండా కు చెందిన జాటోతు రాజులు సారా తయారీ విక్రయాలు జరుపుతూ గతంలో పట్టుబడ్డారు. వారిని ఆయా మండలాల తహసిల్దార్ ల ఎదుట బైండోవర్ చేశారు. కాగా బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి తిరిగి అదే తరహాలో సారా తయారీ, విక్రయాలు చేపట్టారు. నిందితులపై ఎక్సైజ్ పోలీసులు బీచ్ కేసు నమోదు చేసి ఖమ్మం జైలుకు తరలించారు.కాగా వారి నుంచి రూ.1.35 లక్షల జరిమానా వసూలు చేశారు. ఎక్సైజ్ ఎస్ఐలు రవళి రెడ్డి, శంకర్ ల ఆధ్వర్యంలో ఇటీవల పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. నాటు సారా తయారీ, రవాణా చేయడం నేరమని, బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జైలు శిక్ష, జరిమానా విధిస్తామని ఇంచార్జ్ ప్రవీణ్ తెలిపారు. తొర్రూరులో గుడుంబా రహితంగా మార్చేందుకు అందరూ సహకరించాలని కోరారు.

# అన్ని దానాలలో కెల్లా జలదానం గొప్పది...

తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 4




తొర్రూర్ మండలంలోని గుర్తురు గ్రామంలో బాలవికాస అనుబంధ సంఘమైన జన వికాస సంఘం ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇసం పల్లి బాలకృష్ణ సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలవికాస ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలుపుతూ,మహిళల సంక్షేమం కొరకు బాలవికాస ఆధ్వర్యంలో అనేక స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను నిర్వహించి మహిళలను ప్రోత్సహించడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస మెయిన్ కో-ఆర్డినేటర్ జలగం శైలజ, కో-ఆర్డినేటర్ శోభారాణి, మాజీ ఎంపీటీసీ కవిత, వార్డ్ సభ్యులు,బాలవికాస సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి. హనుమాన్ జయంతి ఉత్సవాలను ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలి

## సంగారెడ్డి డిఎస్పి ఏ సత్తయ్య

ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) ఏప్రిల్ 4

సదాశివపేట పట్టణంలో శ్రీరామనవమి హనుమాన్ జయంతి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సంగారెడ్డి డి.ఎస్.పి ఏ సత్తయ్య అన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాహాా డి.ఎస్.పి హాజరై సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సదాశివ పేట పట్టణంలో అన్ని పండుగలు కులమతాలకు అతీతంగా హిందూ ముస్లింలు సోదర భావంతో జరుపు కోవడం సంతోషకరం అన్నారు.హాాశ్రీరామనవమి . హనుమాన్ జయంతి ఊరేగింపు లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు అనిపిస్తే పోలీసులకుసమాచారం అందజేయాలన్నారు. మైనార్టీ పెద్దలు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి పండుగలను హిందూ ముస్లింలు అన్నదమ్ముల వలె జరుపుకోవడం జరుగుతుందన్నారు.హిందూ పెద్దలు మాట్లాడుతూ సదాశివపేట పట్టణంలో హిందూ ముస్లింల ఐక్యత సోదర భావంతో రంజాన్.హాా వినాయకచవితి. ఉగాది. శ్రీరామనవమి తదితర పండుగలను



కలిసిమెలిసి అన్నదమ్ముల వలె ఒకరి పండువలోన ఒకరు పాల్గొని ఆనందోత్సవాల మధ్య జరుపు కోవడం జరుగుతుందన్నారు.హాా ఈకార్యక్రమంలో మాజీ చైర్మన్ మునిపల్లి సత్యనారాయణ. మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్. మాజీ వైస్ చైర్మన్ పిల్లోడి



విశ్వనాథం.హాాఎక్కౌన్సిలర్లు నాగరాజుగౌడ్. కలీం పటేల్. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు నాగులపల్లి పవన్ కుమార్ గౌడ్. సభ్యులు ఓదెల మాణిక్ రావు. శరత్చంద్ర. పాండు రంగారెడ్డి.మైనార్టీ పెద్దలు అక్బర్ హుస్సేన్. చోటు బాయ్. సజ్జి. జున్ను. తదితరులు పాల్గొన్నారు.





## శ్రీకాలభైరవ విగ్రహ. ధ్వజస్తంభప్రతిష్ట మహొూత్సవంలో పాల్గొన్న జిల్లా వీర సేవ లింగాయత్ సమాజం

ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి ) ఏప్రిల్ 4

రైకోడ్ మండల్ ధర్మాపురం లో వెలసిన శ్రీ లలిత కోటి ఆర్థిక లింగేశ్వర స్వామి దేవాలయంలో మూడు రోజులుగా నిర్వహించబడుతున్నటువంటి శ్రీ కాలభైరవ స్వామి మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట మహొూత్సవంలో శుక్రవారం నాడు జిల్లా వీర సేవ లింగాయత్ సమాజం గౌరవ సలహాదారుడు అనిమిశెట్టి జయప్రకాష్ వారి సమాజ సభ్యులు ఆలయాన్ని సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో యూవాపురం శివప్రసాద్ , జిల్లా యువజన అధ్యక్షులు బుగ్గనగారి మల్లికార్జున్, నాగరాజ్, కసిరి శ్రీకాంత్ అర్చక పురహితులు జంగం మహేష్ స్వామి, విజయ్ స్వామి, నాగభూషణం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ పేద కుటుంబాలకు వరం లాంటిది

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఏప్రిల్ 4



పదర మండల కేంద్రంలోని రేషన్ దుకాణం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతి ఒక్కరి కడుపు నింపాలనే లక్ష్యంతో దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రజా పంపిణీలో గొప్ప పథకానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలందరికీ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా పదర మండలం లో ఉన్నటువంటి రేషన్ షాపుల వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ప్రజాపాలనలో భాగంగా పేదలకు అందించే ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి , తహసిల్దార్ సురేష్ బాబు ,ఎంపీడీఓ వెంకటయ్య , మండల అధ్యక్షులు రామలింగయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ , జిల్లా ఉపాధ్యక్షులు , చిన్న చంద్రయ్య , మండల రేషన్ డీలర్ అధ్యక్షులు, సత్యం , యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.హన్మంత్ నాయక్ , మద్దిమడుగు డైరెక్టర్ శుభాదాసు, మరియు , శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హరి, మరియు, మైనార్టీ అధ్యక్షులు , షరీఫ్ , కాంగ్రెస్ నాయకులు ,వెంకటయ్య, రేణు , దాసు, కాజా, దగ్గ నాయక్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




## ఎస్ సి పి ఆర్ జగదీశ్వర్ కు సన్మానం

ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా( బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్) ఏప్రిల్ 4

వీరశైవ లింగాయత్ఈరోజు వీరశైవ లింగాయత్ రాష్ట్ర అధ్యక్షులు పి సంగమేశ్వర్.వీరశైవ లింగబలిజ సంఘం ఆధ్వర్యంలోహాా%ు%. జగదీశ్వర్హాాఎస్సీ,పిఆర్ పదోన్నతి పై వెళ్తున్న ఆయనను శుక్రవారం నాడు శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ రాష్ట్ర అధ్యక్షులు పి సంగమేశ్వర్ మాట్లాడుతూ.హాాజగదీశ్వర్ వారుహాాఈ ఈ నుంచిహాా ఎస్సీఈపదోన్నతి పైహాా మెదక్హాా వెళ్లడం సంతోషకరం. ఆయన విధినిర్వాహణలో ఆయురారోగ్యాల తో ఉండి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు నందుకు వీడ్కోలు పలికి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమములో పాల్గొన్న వారురాష్ట్ర అధ్యక్షులు శ్రీ. %ూ%. సంగమేశ్వర్ జి హెచ్ ఎం ఎస్ అధ్యక్షులు శివ శరన్ , గౌ. అధ్యక్షులు ధనంజయ అధ్యక్షులు పృథ్వి రాజు ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్పాటిల్ కోశాధికారి గోవురాజు ఉపాకోశాధి కారి శివఉపాధ్యక్షులు సంగిశెట్టి కార్యదర్శులు శివకుమార్, గౌలిశ్వర్, మల్లికార్జున్ శెట్టి, జగదీశ్వర్, రవీందర్, శ్రీనివాస్, మల్లన్న, మరియు జగన్మోహన్ రెడ్డి, చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ నేత శివ జన్మదిన వేడుకలు



ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) ఏప్రిల్ 4

సదాశివపేట పట్టణంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, నివాస గృహంలో శుక్రవారం నాడు19 వాడు బిఆర్ఎస్ నేత భరాడి శివ. ఆంజనేయులు ల జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్.మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ ఆధ్వర్యంలో జన్మదిన కేకు కట్ చేయించి మిఠాయిలు పంచుకున్నారు. సందర్భంగా చైర్పర్సన్, మరియు వైస్ చైర్మన్లు మాట్లాడుతూ యువత రాజకీయాల్లో రాణించాలని, నేటి యువత చేతిలోనే రేపటి దేశ భవిష్యత్తు ఉంటుందన్నారు. రానున్న రోజులలో పార్టీల్లో అంచలంచలుగా ఎదగాలని. పుట్టినరోజు పండుగలు ఉన్నతా స్థాయిలో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. జన్మదినాని జరుపుకుంటున్న బరాడి శివ. ఆంజనేయులుకు జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు. మాట్లాడుతూ.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, పృధ్వీరాజ్, తులసి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.